కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 10, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## బీఆర్ఎస్ నాయకులను
# బొక్కలో పెడతం!



- తప్పుడు కేసులను బనాయించిన వారిపై చర్యలు తప్పవు
- రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
- విర్రవిగుతున్న ప్రతిఒక్కరికి బుద్ధి చెబుతాం..
- సొల్లు చెప్పడంలో కేసీఆర్ దిట్ట
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- భాగ్యనగర్ తండా బీఆర్ఎస్ నుంచి భారీగా కాంగ్రెస్ లో చేరికలు

కారేపల్లి, కెరటం న్యూస్

అధికార మదంతో తప్పుడు కేసులను బనాయించి తమ నాయకులను, కార్యకర్తలను నానా ఇబ్బందులకు గురిచేస్తున్న బీఆర్ఎస్ నాయకులను బొక్కలో పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని.. రానున్నది ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా బీఆర్ఎస్ కు చెందిన సుమారు 500 కుటుంబాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తప్పుడు కేసులన్నింటిని మాఫీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. డబుల్ బెడ్ రూమ్, పోడు భూములు, లక్ష రూపాయాల రుణమాఫీ మొదలగు మయమాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఈసారి కూడా రావాలని చూస్తున్నాడని కానీ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్ కు అధికారం కట్టబెట్టే ఆలోచనలో లేదని పేర్కొన్నారు. తెలంగాణ యావత్తు కాంగ్రెస్ వైపే చూస్తుందని పేర్కొన్నారు. సొల్లు మాటలు చెప్పే కేసీఆర్ ను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని అధికారం ఉందని విర్ర విగుతున్న ప్రతి ఒక్కరికి బుద్ధి చెబుతామన్నారు. మిగతా 2లో..



## ప్రగతి కావాలంటే
# కాంగ్రెస్ రావాల్సిందే

- బీఆర్ఎస్ ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదు..
- కార్మిక రంగానికి కారు చీకట్లు..
- మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రగతి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని మాజీ కేంద్ర మంత్రి వర్యులు రేణుక చౌదరి స్పష్టం చేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలను, ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మిగతా 2లో..

## ఉద్యోగుల సంక్షేమమే
# టీఎన్జీఓస్ ఆశయం

- ప్రతీ ఉద్యోగి సొంతింటి కలను నిజం చేద్దాం...
- టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్
- వైద్య ఆరోగ్యశాఖలో హౌజింగ్ సొసైటీ సభ్యత్వ నమోదుకు భారీ స్పందన

3 లో



## అమ్మా ..
# బైలెల్లినాదో..







- ఆషాడ మాసం సందర్భంగా శివశక్తుల విన్యాసాలతో ముత్యాలమ్మ బోనాలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో రెడ్డిపల్లి గ్రామం మరమ్మ గుడి ప్రాంతంలో ఆషాడ మాసం మూడువ ఆదివారం పురస్కరించుకుని పాలు, బెల్లం, బియ్యంతో ఉడికించిన నైవేద్యం, పసుపు, కుంకుమ, శారీ, గాజులు మరియు ఒడిబియ్యాని శివశక్తుల, చౌదరిల్ల ఆధ్వర్యంలో డప్పు వాయి దాలతో, మేళతాళాలతో, మిగతా 2లో..

# బీఆర్ఎస్ నాయకులను బొక్కలో పెడతం!

(మొదటిపేజీ తరువాయి..)

14లక్షల ఎకరాలకు పట్టాలు పొందేందుకు బీద పోడు రైతులు అర్హులుగా ఉంటే కేవలం నాలుగు లక్షల ఎకరాలు అదికూడా పింక్ కలర్ చొక్కా తొడుక్కున్న వారికి మాత్రమే కేసీఆర్ పట్టాలు కట్టబెట్టాడని విమర్శించారు. రాబోవు కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఖచ్చితంగా ప్రతి బీద పోడు రైతుకు పట్టాలు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తామని తెలిపారు. కేసీఆర్ దీక్ష వల్ల సోనియమ్మ తెలంగాణ ఇవ్వలేదని, 60 ఏళ్లుగా యోధనయోధులు చేసిన పోరాటాన్ని, 1400 మంది అమరుల బలిదానాలను చూసి చలించిపోయి తెలంగాణను ఇచ్చిందన్నారు. ఈసారి



రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చి సోనియమ్మకు గిఫ్ట్ ఇస్తామని ఇందుకు తెలంగాణ ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి చేరిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయభాయి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాశ్, ఇమ్మడి తిరుపతి రావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను, ఎస్.కె. సైదులు, సర్పంచ్ లు అజ్మీరా నరేష్, అదెర్ల స్రవంతి, ఆలోతు ఈశ్వరి నందరాజ్, హీరాలాల్, ధోని, ఎమ్లా నాయక్, కాపా సుధాకర్, షేర్ పాల్గొన్నారు.



## తిరుమలాయపాలెం సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా పప్పుల వేణుగోపాల్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఖమ్మం. తిరుమలయపాలెం పాఠశాలలు ప్రారంభం అయిన తర్వాత మొదటి ఉపాధ్యాయుల మరియు పిల్లల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు నుంచి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సమావేశంలో పేరెంట్స్ కమిటీ వేయడం జరిగింది.కమిటీ ప్రెసిడెంట్ గా పప్పుల. వేణుగోపాల్,జనరల్ సెక్రటరీగా కె.నవీన్ కుమార్,కె.రవి,యమ్. నాగేశ్వరరావు దార.సురేష్ ఇతర సభ్యులు మొత్తం పన్నెండు మందిని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ అనంతరం ప్రిన్సిపాల్ అర్జున్ మాట్లాడుతూ....ప్రధానంగా వున్న తాగునీటి సమస్యను తొందరగా పరిష్కరించుకోవాలని అలాగే పిల్లల తల్లి తండ్రులు వస్తే తప్ప విద్యార్థులను ఇంటికి పంపించమని,పిల్లలకు ఏదైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వుంటే ముందే చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి.బోస్, ఉపాధ్యాయులు నాగరాజు, వాసుదేవ్,మురళి,నాగమణి,స్రవంతి, ఉమా మహేశ్వరి, నాగ సత్యవతి, మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు..

- మంత్రి అజయ్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరిన 50 కుటుంబాలు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, మంత్రి పీఏ రవికిరణ్, నాయకులు మండదపు నర్సింహారావు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ఖమ్మం నియోజకవర్గం రాష్ట్రంలోనే బీఆర్ఎస్ పార్టీకి బలమైన శక్తిగా తయారువుతుంది. సీఎం కేసీఆర్ గారి నాయకత్వం లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు వేల కోట్ల నిధులతో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై రఘునాథపాలెం మండలం పుటాన్ తండాలో కాంగ్రెస్ పార్టీ,సీపీఎం నుండి బీఆర్ఎస్ పార్టీలోకి 50 కుటుంబాలు వారు చేరిన సందర్భంగా వారికి మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్,మంత్రి గారి పీఏ రవికిరణ్,నాయకులు మండదపు నర్సింహరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి అజయ్ కుమార్ గారి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేసి,రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో మంత్రి అజయ్ గారిని గెలిపించాలని కోరారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రఘునాథపాలెం మండల రూపురేఖలు మారాయి అని స్పష్టం చేశారు. అది కేవలం మంత్రి అజయ్ కుమార్ గారి ముందు చూపు తోనే సాధ్యమైంది అని అన్నారు.కొందరు డబ్బుతో రాజకీయాలు చేయవచ్చు అని కలలు కంటున్నారు అని, అవి ఖమ్మం నియోజకవర్గంలో నడవవు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అప్జల్,సర్పంచ్ బుజ్జి బాలాజీ,వైస్ సర్పంచ్ బాలాజీ,కొఖ్య,శంకర్,బాల,భూక్య శివన్, యూత్ అధ్యక్షుడు వీరన్న, ఉపేందర్, భద్ర జీ,శ్రీహరి,కిషన్,కుమార్,భాస్కర్, మూడు అనిల్, తెజవత్ మంగీలాల్ బాలాజీ, ఉపేందర్, జగదీశ్ ,రాజేష్ భాస్కర్, వీరన్న, చిన్న, కృష్ణ ,కాలు లాలు, శివ, నరేష్ ,హరికిషన్, కాంతి ,లక్ష్మ, హటియా ,రాంజీ ,కుమార్ తదితరులు గ్రామ నాయకుల పాల్గొన్నారు.



# ప్రగతి కావాలంటే కాంగ్రెస్ రావాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి..)

జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని ఇప్పుడు వాటికి రంగులు వేయించి తమ ఖాతాలో వేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా కేంద్ర మంత్రిగా జిల్లాకు ఎంతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. పాలేరు నుండి పర్ణశాల వరకూ జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్దే నని అన్నారు. కార్మిక రంగానికి రాష్ట్రంలో కారు చీకట్లు కమ్ముకున్నాయని వారి ఘోస నేటి ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. సీఎం కేసీఆర్ ప్రధాని నరేంద్ర మోడీ ఒకటేనని టిఆర్ఎస్కు అనుకూలంగా ఉంటారనే బండి సంజయ్ నువ్వు మార్చి కిసాన్ రెడ్డిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా నియమించారని ఆరోపించారు. కెసిఆర్ మోడీది ఒకటే స్వభావం అని ఆరోపించారు. మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి చూస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ దేశం సమైక్యంగా ఉంచాలని తపన పడుతున్నారని అన్నారు. నేడు దేశంలో మహిళలకు రక్షణ కరువు అయిందని మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని వాటిపై కేసులు నమోదు చేయడం లేదని విమర్శించారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. నేడు రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆధరణ చూసి ఓర్వలేని మోడీ రాజ్యాంగ సంస్థలను తమ ఆధీనంలో ఉంచుకుని రాహుల్ గాంధీపై దాడులు చేయిస్తుందని అన్నారు. యావత్తు దేశం మార్పు కోరుకుంటుందని ప్రజల అంతా రాహుల్ గాంధీ నాయత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేయనుందని జోస్యం చెప్పారు. టీ పిసిసి అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం మాట్లాడుతూ..బీజేపీ బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. రెండూ కలిసి కాంగ్రెస్ ను దెబ్బ తీయాలని చూస్తున్నాయని విమర్శించారు. ఇద్దరు ఒకరిపై ఒకరు పస లేని ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను మభ్య పడుతున్నాయని ఆరోపించారు. నిజానికి రెండు ఒకే నాణేనికి చెందిన బొమ్మ బోరుసులే నని హితవు పలికారు. మోడీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నరనే రాహుల్ గాంధీ పై మోడీ దాడులు చేయిస్తున్నారని అన్నారు. మోడీ కి ముహూర్తం దగ్గర పడిందని యావత్తు దేశం రాహుల్ గాంధీ వైపే ఉన్నారనేది స్పష్టం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వడ్డెబోయిన నరసింహారావు, మిక్కిలినేని నరేందర్, ముస్తఫ, రఫీదాభేగం, పగడాల మంజుల, రామసహాయం మాధవి రెడ్డి, మట్టా దయానంద్, పాలకుర్తి నాగేశ్వరావు, సూరంపల్లి రామారావు, కట్ల రంగారావు, రామూర్తి నాయక్, యడవల్లి కృష్ణ,నున్నా రామకృష్ణ, మందడి ఇజ్రాయేలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అమ్మా .. బైలెల్లినాదో..

(మొదటిపేజీ తరువాయి..)

అంగరంగ వైభవంగా శివశక్తుల విన్యాసాలతో బోనాలు ఎత్తుకుని ఊరేగించుకుంటూ వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆషాడం మాసంలో శివశక్తులు బోనాలు అర్పించడం ఆనవాయితిక వస్తుందన్నారు. వర్షాలు బాగా కురవాలని, పాడిపంటలు పండాలని సకలజనులను సిరి సంపదలతో, సుఖ భోగాలతో చాల్లగా చూడాలని అమ్మ వారిని వేడు కున్నారు. ఈ కార్యక్రమంలో మారెమ్మ గుడి ప్రధాన అర్చకులు రామశర్మ, గుడి చైర్మన్ మట్టా వెంకటేశ్వర్లు, శ్రీను స్వామి, త్రిపురాంబస్వామి, సైదులు స్వామి, వెంకి స్వామి, మల్సూరు స్వామి, ఉప్పి స్వామి, పద్మ స్వామి పాల్గొన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సుమారుగా 300 మంది భక్తులు బోనాలు ఎత్తుకుని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# తెలంగాణ కాంగ్రెస్ గతిని, స్థితిని మార్చిన

# పీపుల్స్ మార్చ్

- వివిధ వర్గాలు ప్రజలకు మళ్లీ దగ్గరైన కాంగ్రెస్
- కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపి, గెలుపు ధీమా పెంచిన యాత్ర..
- కలిపి, నిలిపి నడిపిన పాదయాత్ర
- ఒక వ్యక్తి నుండి వ్యవస్థ శక్తిగా ఎదిగిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు

ప్రత్యేక ప్రతినిధి, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పరిస్థితి భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కు ముందు తరువాత అనేలా ఉన్నది అందులో ఎవరికి ఎటువంటి అతిశయోక్తి అవసరంలేదు ఎందుకు అంటే పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ముందు కాంగ్రెస్ పార్టీ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంది ఎంతలా అంటే ఆ పార్టీ తెలంగాణలో రెండవ స్థానం అయినా సాధిస్తుందా? నాయకులు కలిసి పని చేస్తారా? అసలు ఉండేవారు ఎవరూ? పోయేవారు ఎవరు? అని పార్టీ కార్యకర్తలు తో పాటు, ఢిల్లీ అధినాయకత్వం కూడా డైలమా లో పడింది అందుకే ఏఐసీసీ తీవ్ర ఆలోచనల మధ్య రాష్ట్రం నుండి తన నిఘావర్గాల(పార్టీ వ్యవస్థ) ద్వారా సమాచారం సేకరించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసింది. తెలంగాణ ప్రాంతం మొదట నుండి ఉద్యమాలకు నాయకత్వం వహించిన ప్రాంతం, పెద్దల మీద పేదలు అనేక పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ సొంతం అది జల్ జంగల్ జమీన్ ఉద్యమం అయినా,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అయినా ఆఖరికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు జరిగిన ఉద్యమం అయినా పెత్తందార్లు మీద, భూస్వాముల మీద స్వయం పాలన కోసం అనే విషయం అందరికి తెలిసిందే ఆ చరిత్ర తెలిసిన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం జాతీయ స్థాయిలో విస్తృత స్థాయిలో సమాలోచనలు చేసి,తెలంగాణ ప్రజల్లో గూడు కట్టుకున్న సామాజిక తెలంగాణ అంశాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో బడుగులు, బలహీన వర్గాలు వారి కోసం వారే ప్రశ్నించేందుకు చట్ట సభల్లో ప్రతిపక్ష నేతగా అవకాశం ఇస్తే ఎమ్మెల్యేలను దొంగ దారిలో కొన్న తన గొంతుతో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు ను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని ఢిల్లీ పెద్దలు రాష్ట్ర ఇంచార్జ్ ద్వారా కబురు పంపి అందుకు కావల్సిన రూట్ మ్యాప్ కూడా ఏఐసీసీ నే సిద్ధం చేసి భట్టీని పాదయాత్ర మొదలు పెట్టించింది.

కలిసొచ్చే కాలం ఉంటే నడిసొచ్చే కొడుకు పుడుతారు అంటే ఇదేనేమో కాంగ్రెస్‌కి కాలం కలిసొచ్చే సమయం వచ్చింది అందుకే ఈ పాదయాత్ర కు మొదలు ప్రశ్నార్థకంగా ఉన్న కాంగ్రెస్ నేడు గెలుపు అవకాశాలు సుస్పష్టంగా కనిపిస్తుంది...పాదయాత్రకు తోడు కర్ణాటక ఫలితాలు కూడా తోడవడంతో కాంగ్రెస్ లో చేరికలు ఊపందుకున్నాయి ఇక ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు అనుకూలంగా ప్రజలు తీర్పు రానున్నది అని కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాలు ఆయా రాష్ట్ర ప్రతినిధులకు నివేదికలు సమర్పించినాయి అంటే పాదయాత్ర ప్రభావం ప్రజల్లోకి ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు ఈ యాత్రను తమ యాత్రగా భావించి విజయవంతం చేశారు అని చెప్పొచ్చు. ఈ యాత్ర గతంలో కాంగ్రెస్‌కి దగ్గర ఉండి దూరమైన వివిధ వర్గాల ప్రజలు, సామాజిక వర్గాలను దగ్గర చేసింది పాదయాత్ర లో భట్టి విక్రమార్క పడిన శ్రమకు మాజీ నకల్స్ కూడా తమ మద్దతు తెలియజేయడం ఇది నిజంగా గొప్ప అపూర్వగట్టంగా పరిగణించాలి సుదీర్ఘంగా కాంగ్రెస్ ప్రభుత్వాల మీద అడువుల్లో ఉండి పోరాటం చేసి జన జీవనస్రవంతిలోకి వచ్చిన వారే మళ్ళీ కాంగ్రెస్ ప్రతినిధికి మద్ధత్తు తెలియజేయడం అంటే ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. కచ్చితంగా ఈ యాత్ర కాంగ్రెస్ శ్రేణులను వెన్ను నిమురుతూ కథనరంగంలోకి నెట్టింది వారికి గెలుపు మీద ధీమా వచ్చేలా చేసింది, అచ్చంపేట, దేవరకొండ, సూర్యాపేట, పెద్దపల్లి, జనగామ లాంటి కొన్ని నియోజక వర్గాల్లో ప్రజలు నుండి అనూహ్యమైన స్పందన చూసి నిర్వాహకులు సైతం ఆనందం వ్యక్తం చేయడం గమనార్హం. గ్రూపులు,గొడవలు నిత్యం తగాదాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కాంగ్రెస్ ఈ యాత్రలో కలిసి పని చేశారు ఒకటి రెండు చిన్న చిన్న ఘటనలు తప్పా ఈ పాదయాత్ర సజావుగా విజయవంతంగా నడిచింది,ఈ యాత్ర ఆసాంతం అధిష్టానం పరిశీలిస్తూ ఎవరూ ఎవరు ఏమి చేస్తున్నారు అని ఆరా తీసింది అందుకే మొన్న ఢిల్లీలో జరిగిన సమావేశంలో రాహుల్ కాస్త ఘాటుగానే స్పందించారు. కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు,మహాపురుషులు అవుతారు అని ,సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు ఈ పాదయాత్ర లో ప్రజలను కలిసిన తీరు వారిని అక్కున చేర్చుకున్న విధానం,వారి సాధకబాధలు వినడంలో ఓపిక ఆరోగ్యం సహకరించకున్నా మొండిగా యాత్ర సాగించిన తీరు అభినందించాల్సిందే అందుకే నేడు భట్టి విక్రమార్క రాష్ట్రములో ఒక వ్యక్తి నుండి వ్యవస్థ శక్తిగా మారినాడు, పేదల మదిలో నిలుస్తూ,రైతులు, కార్మికులు, ఉద్యోగులు విద్యార్థులు, నిరుద్యోగులు అందరి సమస్యలు వింటూ వారికి భరోసా ఇస్తూ ఇందిరమ్మ రాజ్యం వస్తే మీకు న్యాయం జరుగుతుంది అని నమ్మకం కలిగించడం ద్వారా తెలంగాణ ప్రజలకు ఒక నూతన శక్తిగా ఆవిర్భవించాడు... దానికి అనుగుణంగానే మొన్న ఖమ్మం లో జరిగిన ముగింపు సభలో రాహుల్ ఆయనకు ఇచ్చిన ప్రాధాన్యత యావత్ తెలంగాణ లో చర్చాంశనీయం అయింది.

# ఉద్యోగుల సంక్షేమమే టీఎన్జీఓస్ ఆశయం..

- **ప్రతీ ఉద్యోగి సొంతింటి కలను నిజం చేద్దాం...**
- **టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్**
- **వైద్య ఆరోగ్యశాఖలో హౌజింగ్ సొసైటీ సభ్యత్వ నమోదుకు భారీ స్పందన**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఉద్యోగుల సంక్షేమమే టీఎన్జీఓస్ ప్రధాన లక్ష్యమనీ, ప్రతీ ఉద్యోగి సొంతింటి కలను ని చేసేందుకు టీఎన్జీఓస్ కృషి చేస్తుందని టీఎన్జీఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు, జెఏసీచైర్మన్ అఫ్జల్ హసన్ స్పష్టం చేశారు. నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం టీఎన్జీవో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్.సాగర్ అధ్యక్షతన మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యల సాధన పట్ల చిత్త శుద్ధితో పనిచేస్తున్న సంఘం ఒక్క టీఎన్జీఓ సంఘమేనని అటు రాష్ట్ర నాయకత్వం మామిళ్ళ రాజేందర్, మారం జగదీష్ నేతృత్వంలో ఎలా పని చేస్తున్నాదో జిల్లాలో జిల్లా నాయకత్వం కూడా అలానే పని చేస్తున్నదని, కేవలం సమస్యలు ఉన్నప్పుడే కాకుండా ఇతర సంఘ కార్యక్రమాలలో కూడా ఉద్యోగులు చురుకుగా పాల్గొనాలని, ఏదైతే కొత్త జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లా కు కూడా జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర నాయకత్వం జిల్లా కలెక్టర్ ల సహాయ సహకారాలతో ప్రతి ఉద్యోగి సొంతింటి కల నెరవేర్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినారు. మెడికల్ ఉద్యోగులు హౌజింగ్ సొసైటీ లో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో 132 మంది ఉద్యోగులు సభ్యత్వాలు పొందినట్లు చెప్పారు. సెల్ఫ్ డిక్లరేషన్ ద్వారా సదరు పాత సొసైటీలో ఉన్న సభ్యత్వాలు రద్దు చేసుకుని,కొత్త సొసైటీలో సభ్యత్వాలు తీసుకుంటున్నట్లు వ్రాత పూర్వకంగా సెల్ఫ్ డిక్లరేషన్ ఇచ్చి, కొత్త సొసైటీ లో సభ్యత్వాలు పొందినట్లు తెలిపారు.

### మెడికల్ ఫోరమ్ అధ్యక్షుడిగా బుద్దా రామకృష్ణ ఎన్నిక..

వైద్య ఆరోగ్య శాఖ అసోసియేట్ అధ్యక్షులు వలి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో మెడికల్ ఫోరమ్ నూతన అధ్యక్షుడిగా బుద్దా రామకృష్ణ ట్రెజరర్ గా కే నాగేశ్వరరావును. ఆర్గనైసింగ్ సెక్రెటరీగా వీ .సుధా కర్‌రావు ,ఈసి మెంబెర్‌గా జీ లింగమూర్తిలను నియ మిస్తూ అఫ్జల్ హసన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు వైద్య ఆరోగ్య శాఖ ఫోరమ్ అధ్యక్షులుగా కొనసా గిన రమేష్ ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ పరిపాలన అధికారిగా పదోన్నతి పై వెళ్లడంతో, ఆస్థానం ఖాళీగా ఉండటంతో నూతన అధ్యక్షుడిగా బుద్దా రామకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అఫ్జల్ హసన్ తెలిపారు. అనంతరం పదోన్నతిపై వెళ్తున్న రమేష్ ను జిల్లా మరియు ఫోరమ్ బాధ్యులు ,వైద్యశాఖ ఉద్యోగులు ఘనంగా సన్మాననించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరు కొండ చంద్రశేఖర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్,కిరణ్ ,పుల్లయ్య ,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా,సెక్రెటరీ కట్టా నవీన్ ,రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, నేలకొండపల్లి యూనిట్ అధ్యక్షులు లవన్, కల్లూరు యూనిట్ కార్యదర్శి సవర్జన్ పాల్, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి, ఇ.స్వప్న, వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, మల్లీశ్వరి మెడికల్ హెల్త్ ఫోరమ్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు ,వై.శ్రీనివాసరావు, పురుషోత్తరెడ్డి, హాస్పిటల్ ఫోరమ్ హబీబ్, ఫిరంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే



- 12 శాతానికి పెంచుతామని చెప్పి బీఆర్ఎస్ గాలి కొదిలేసింది
- తమాషా రాజకీయాలు మానకపోతే బీఆర్ఎస్ భరతం పడతాం
- అక్రమ కేసులు బనాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
- మూడు రంగుల కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించడమే మా లక్ష్యం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- బీఆర్ఎస్‌కు చెందిన వెయ్యిమందికి పైగా యువకులు, 500 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక..



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ఆ రిజర్వేషన్లను 12 శాతానికి పెంచుతామని చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. నగరంలోని తుమ్మలగడ్డ ప్రాంతంలో నిర్వహించిన మేము సైతం కార్యక్రమంలో పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ నవాజ్ ఆధ్వర్యంలో 39, 40, 42వ డివిజన్లకు చెందిన సుమారు వెయ్యిమందికి పైగా యువకులు, 500 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరారు. తొలుత పొంగులేటి క్యాంపు కార్యాలయం నుంచి తుమ్మలగడ్డ వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం పొంగులేటి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తమాషా రాజకీయాలు మానుకోకపోతే భరతం పడతామని ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై అక్రమ కేసులను బనాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, అవసరమైతే వారిని కాపాడుకునేందుకు తమంతా రోడ్డెకెందుకు సిద్ధమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు రంగుల కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో తెలుసుకునే రోజులు అతి దగ్గర్లోనే ఉన్నాయని రావణాపాలనకు స్వస్తి పలకడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మిక్కిలినేని నరేందర్, ముస్తాఫా, అలె సాయి కిరణ్, మహ్మద్ చంటి, ఎస్.కె. అజీం, ఎస్.కె. జావిద్, ఎం. అఫ్సర్ బేగ్, ఎండీ, ఇమ్రాన్, ఎస్.డి. జావిద్, మియాభాయ్, ఇమామ్ భాయ్, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు భూమి కలిగిన రైతులందరికీ ధరణి ద్వారా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

- రైతు రుణమాఫీ చేయాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



వైరా, కెరటం న్యూస్

తెలంగాణలో సాగు భూమి కలిగిన రైతులందరికీ ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు జారీ చేయాలని, రైతు రుణమాఫీ వెంటనే చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన సిపిఎం సభ్యులు రాజకీయ శిక్షణ తరగతులు రెండోవ రోజు వర్తమాన రాజకీయాలపై బొంతు రాంబాబు, మితవాద రాజకీయాలపై బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం మూలంగా పేదిరికం, నిరుద్యోగం నిత్యావసరాల ధరలు పెరుగుదల ప్రభావం ఉందని అన్నారు, తెలంగాణ రాష్ట్రం లో సాగు భూమి కలిగిన రైతులందరికీ ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి అని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ లక్ష రూపాయలు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం లో తీవ్ర వర్ష భావ పరిస్థితులలో రైతులకు అవసరమైన విత్తనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, మాజీ ఎంపిపి బొంతు సమత ,పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరావు, గుమ్మా నరిసింహరావు,రాచ్చాబంటి బద్రిన్న, పారుపల్లి శ్రీనాథ్ పాపగంటి రాంబాబు సంక్రాంతి పురుషోత్తం మల్లెంపాటి ప్రసాద్,కురగుంట్ల శ్రీనివాసరావు, బెజవాడ వీరభద్రం, తోట కృష్ణవేణి, కంసాని మల్లిక, తాటి కృష్ణ కుమా రి, చావా కళావతి మాడపాటి మల్లికార్జున్, మాడపాటి రామారావు, ఓర్స్ సీతారాములు, పల్లెబోయిన కృష్ణ, కామినేని రవి చిత్తారు మురళి, కిన్నెర మోతి,గోడ్ల లక్ష్మయ్య, అనుమోలు రామారావు, యనమద్ది రామకృష్ణ, పుచ్చకాయల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన మల్లు నందిని విక్రమార్క





వనం నాగయ్య, కెరటం న్యూస్: తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మహం కాళి అమ్మవారి ఆషాఢం బోనాలు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క బోనమెత్తుకున్నారు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో అమ్మవారికి సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క, ఆయన సతీమణి మల్లు నందినివిక్రమార్క గార్లు కుటుంబ సమేతంగా బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భట్టివిక్రమార్క దంపతులను వేదమంత్రాలతో పూజారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో బోనాలను మరియు పట్టు వస్త్రాలను సీఎల్పీ లీడర్ భట్టివిక్రమార్క దంపతులు స్వయంగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్,బల్మోర్ వెంకట్, మెట్టు సాయికుమార్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కుల వ్యవస్థకు ఎదురు నిలిచింది మాలలే..

- ప్రముఖ సామాజిక విశ్లేషకులు మల్లేపల్లి లక్ష్మయ్య
- ఘనంగా యూనిటీ ఆఫ్ మాల ద్వితీయ వార్షికోత్సవం

వనం నాగయ్య, కెరటం న్యూస్

సమాజంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ఎదురు నిలబడిన ఘనత మాల కులస్తులదని ప్రముఖ సామాజిక విశ్లేషకులు , బుద్ధవనం ప్రాజెక్టు డైరెక్టర్ మల్లేపల్లి లక్ష్మయ్య పేర్కొన్నారు. నగరంలోని కృష్ణ ఫంక్షన్ హాల్‌లో యూనిటీ ఆఫ్ మాల ద్వితీయ వార్షికోత్సవం సభ ఘనంగా నిర్వహించారు . తొలుత సంఘం జెండాను డాక్టర్ జగదీష్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వచ్చిన వక్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు . కార్పొరేటర్ బి.జి క్లైమెంట్ ప్రారంభ ఉపన్యాసం చేశారు . అనంతరం యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో లక్ష్మయ్య మాట్లాడుతూ... మాల జాతి చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. మాల జాతే ఒక సమాజమని , అన్ని రకాల వృత్తుల సమూహం అని తెలిపారు. గ్రామ రక్షణకు పాల్పడ్డారని తెలిపారు. మాలల్లో సైనిక వారసత్వం సైతం దాగి ఉందన్నారు. బ్రాహ్మణ సమాజం కుల వ్యవస్థకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడింది మాలలేనని గుర్తు చేశారు . సమాజ అభివృద్ధిలో మాలల కృషి ఎంతో ఉందని తెలిపారు. మనకు కావలసిన హక్కులు, విద్య, ఉద్యోగం, వైద్యం ఎవరి బిక్ష కాదని ప్రభుత్వం నుంచి తీసుకోవలసిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు . వ్యవసాయ రంగంలో మార్పులకు మాల సమాజం ఓ నాంది పలికిందని, వ్యవసాయ పనులకు మాల కులస్తులు ఆధారమని తెలిపారు. వైద్యరంగంలో బైండ్లు, కంబాల జాతులు ఆనాడు వైద్య వృత్తిని కొనసాగించారని, ప్రస్తుతం మాలల్లో సైతం ఎందరో వైద్యులుగా ఎదిగి పేదలకు సాయం చేస్తున్నారని తెలిపారు మాలలు సామాజిక రాజకీయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఎంత ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను కొందరు తప్పు పడుతున్నారని, అగ్రవర్ణ కులాల స్థాయికి దళితులు వచ్చేవరకు రిజర్వేషన్లు వర్తించేలా చేయాలని డిమాండ్ చేశారు. మాలలు ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారానికి మార్గం దొరుకుతుందని, ఒక లక్ష్యం ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయవద్దని, అగ్రవర్ణ కులాల దాడులకు ప్రతిదాడులే సమ స్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. అనంతరం విశిష్ట అతిథులు , ప్రముఖ వైద్యులు సీనియర్ కార్డియాలజిస్ట్ ఎం.ఎఫ్ గోపీనాథ్, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ ప్రసంగించారు. ముఖ్య అతిథి మల్లేపల్లి లక్ష్మయ్యకు నిర్వాహకులు ప్రత్యేక జ్ఞాపిక అందజేసి శాలువా కప్పి ఘన సత్కారం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కే.స్వర్ణకుమారి, సౌమ్య, సుబ్బారావు, విమల, ఇరిగేషన్ ఎస్ ఈ తలారి జగదీష్ , యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు కందుల ఉపేందర్ , గుమ్మడి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓనమాలు నేర్పిన పెవిలియన్ గ్రౌండ్

- మంచి స్నేహితులు-ఆత్మ విశ్వాసమే ఉన్నత స్థితిలో నిలిపింది
- ఏసీపీ రాజశేఖర్ రాజు
- ఏసీపీని ఘనంగా సన్మానించిని పెవిలియన్ వాకర్స్ కమిటీ
- అందరూ ఆరోగ్యంగా ఉండాలి - ఉన్నత స్థితిలో నిలవాలి
- పెవిలియన్ వాకర్స్ కమిటీ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్



ఖమ్మం ప్రతినిధి, కెరటం న్యూస్

మంచి స్నేహితులు, ఆత్మ విశ్వాసమే నన్ను ఉన్నత స్థితిలో నిలిపిందని, ఓనమాలు నేర్పిన పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ మిత్రులను ఎప్పటికీ మరిచిపోనని ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో ఏసీపీగా పనిచేస్తున్న రాజశేఖర్ రాజు అన్నారు. ఆదివారం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ ఆద్వర్యంలో వాకర్స్ కమిటి సభ్యులు ఏసీపీని పూల బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాజీ పెవిలియన్ గ్రౌండ్ క్రీడాకారుడిగా ఉన్నత స్థితికి ఎదిగిన ఏసీపీ రాజశేఖర్ రాజును సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పెవిలియన్ వాకర్స్ కమిటీ సభ్యులు ఆత్మ విశ్వాసంతో ఏసీపీ రాజశేఖర్ రాజును ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ.. ఓనమాలు నేర్పిన పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ మిత్రులను ఎప్పటికీ మర్చిపోనని, ఈ గ్రౌండ్ ద్వారానే బాస్కెట్బాల్ క్రీడాకారుడుగా జాతీయస్థాయిలో రాణించగలిగానని అన్నారు. గుర్తుంచుకొని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్, రాకం శ్యామ్ బాబు, దామోదర్ రెడ్డి, అంబాల వెంకటేశ్వర్లు, నర్సింహారావు, సతీష్, హరి, రామనాథం, మాధవి, రాణి, కళ పాల్గొన్నారు.



# దసరా లఘుచిత్ర పోస్టర్ ఆవిష్కరణ

- పెద్దగోపతి యువత లఘు చిత్రాలకు పొంగులేటి ప్రశంసలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు సినీరంగం పై మక్కువతో పలు లఘు చిత్రాలను నిర్మిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల విడుదలైన దసరా సినిమాకు స్పూఫ్ గా లఘుచిత్రాన్ని చిత్రీకరించారు. ఈనెల 10న హర్షనేతాజి యూట్యూబ్ ఛానల్ లో విడుదలకానున్న ఈ చిత్ర పోస్టర్ ను ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయలను ఉన్నది ఉన్నట్టుగా ప్రతి ఒక్కరికి తెలియజేసేలా వారు ఏర్పాటు చేసుకున్న యూట్యూబ్ ఛానల్ ఓ వేదికగా ఉండాలని సూచించారు. రాబోవు రోజుల్లో సినీరంగంలో ఓ ఉన్నత శిఖరానికి ఎదగాలని ఈ సందర్భంగా పొంగులేటి తన ఆశీస్సులను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నక్క మహేష్, నిర్మాతలు బండ్ల పుల్లయ్య, లక్ష్మి, హీరో హర్ష నేతాజి, కెమెరామెన్లు శ్యామ్, నరేష్, నటీనటులు హారిక, హాసిని, కర్రి వెంకటేష్, ప్రశాంత్, చింటూ, అఖిల్, ఊటుకూరి రంజిత్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మోటారు వాహన సవరణ చట్టంతో దేశ వ్యాప్తంగా ఆర్టీసీలు నిర్వీర్యం

- ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌లో వక్తలు



వనం నాగయ్య, కెరటం న్యూస్

మోటారు వాహన సవరణ చట్టం తో దేశ వ్యాప్తంగా ఆర్టీసీలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం దాపురించిందని ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో వక్తలు అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ)రాష్ట్ర స్థాయి నిర్మాణ వర్క్ షాప్ జూన్ 8, 9 తేదీలలో ఖమ్మం పట్టణంలో మంచి కంటి హాలు నందు జరిగింది. దేశ రాజకీయ పరిస్థితులు సిఐటియు అవగాహన పాలడుగు భాస్కర్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివరించారు.రవాణారంగంలో మార్పులు నేటి పరిస్థితులు ఆర్ లక్ష్మయ్య ఏఐఆర్ టీ డబ్ల్యూ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి వివరించారు. అధ్యయనం ప్రణాళిక వీరాంజనేయులు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వివరించారు. భవిష్యత్తు కర్తవ్యాలు వజ్రాల శ్రీనివాసరావు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివరించారు. దేశంలో రాష్ట్రంలో పాలకులు పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరించడం వలన కార్మిక వర్గంపై అనేక భారాలు వేధింపులు వేతనాలు పెంచకపోవడం ప్రైవేటీకరణ అధిక ధరలు కాంట్రాక్టు విధానం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు వీటికి పరిష్కారం ఐక్య పోరాటాలు అవసరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన సవరణ చట్టం 2019 తీసుకురావడం వలన దేశంలోని ఆర్టీసీలన్నీ నిర్వీర్యం అవుతున్నాయి. ప్రధానంగా నేషనల్ పర్మిట్ వ్యవస్థ రిజిస్ట్రేషన్ లో మార్పులు చేయటం వలన ప్రైవేటు బస్సులు లాభాలు వచ్చే ఆర్టీసీ రూట్లో స్టేజి క్యారేజ్ పర్మిట్ తో బస్సులు నడిపే అవకాశం కల్పించారు. 2014 తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువ ఉన్నప్పటికీని పెట్రోల్ డీజిల్ ధరలు 50శాతం అదనంగా పెంచారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పెట్రోల్ డీజిల్ పై 16శాతం ఎక్సైజ్ సుంకం పెంచింది ఈ విధానాల వల్ల ప్రజా రవాణా సంస్థ అయినటువంటి ఆర్టీసీలు అన్నీ ధ్వంసం అవుతున్నాయి. ఆర్టీసీలో కాంట్రాక్టు రెగ్యులేషన్స్ ఉద్యోగ భద్రత అయ్యర్ పెన్షన్ డి ఏ ల మీద ఇస్తున్న సర్క్యులర్స్ డిపోలో స్థానిక సమస్యలు నిరంతరం క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని రీజియన్ల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు దేశంలో రాష్ట్రంలో రవాణా రంగంలో వస్తున్న అనేక మార్పులపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి గ్రూపులు చర్చలు జరపడం జరిగింది. వర్క్ షాప్ లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు నిర్ణయాలు చేసారు. వర్క్ షాప్ నిర్ణయాలను ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి వీఎస్ రావు పత్రికలకు విడుదల చేశారు. రాష్ట్రవ్యాపితంగా ప్రైవేటు వాహనాలు అగ్రిగేటర్ పేరట అనుమతి లేకుండా ప్రయాణికులను చేర వేస్తున్నారు. వీటిని అరికట్టాలని, ఆర్టీసీ కార్మికులకు గత 8 సం?లుగా వేతన సవరణ జరగర లేదని, దీనివల్ల ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు అనేక ఇబ్బం దులకు గురి అవుతున్నారు రావల్సిన రెండు వేతన సవరణలు వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర వ్యాపితంగా ఆర్టీసీ కార్మికులకు పని భారం పెరిగిందని, అంతేకాక తీవ్రమైన వేధింపులకు గురి అవుతున్నారని, ఈ అంశాలపై దశలవారీ కార్యక్రమం చేపట్టామని, జులై 12 న జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం ఇస్తామని, జులై 16న జేఏసీ ఆధ్వర్యంలో రెండు టేబుల్ సమావేశాలు నిర్వహించుకున్నట్లు వీ ఎస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు. వీరాంజనేయులు, ప్రచార కార్యదర్శి పి రవిందర్ రెడ్డి, కోశాధికారి గంగాధర్, ఉపప్రధాన కార్యదర్శి . జి లింగమూర్తి, పద్మావతి, పిట్టల సుధాకర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసమే కామన్ సివిల్ కోడ్ బిల్లు

- ఆ బిల్లును తిప్పికొట్టకపోతే రాజ్యాంగానికి పెను ప్రమాదం..
- సున్నితమైన అంశాలను వివాదాస్పదం చెయ్యడం బీజేపీ ఎజెండా..
- రౌండ్ టేబుల్ సమావేశంలో టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కేవలం రాజకీయ ప్రయోజనాలకోసమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కామన్ సివిల్ కోడ్ బిల్లును తెచ్చేందుకు తహతహలాడుతున్నారనీ, ఆ బిల్లును తిప్పికొట్టకపోతే రాజ్యాంగానికి, రాజ్యాంగం భారతపౌరులకు ఇచ్చిన హక్కులకు భంగం కలుగుతుందనీ, సున్నితమైన మతపరమైన అంశాలను వివాదాస్పదం చెయ్యడం ద్వారా ఎన్నికల సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు వారి ఎజెండాను పక్కాగా అమలుచేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ అభిప్రాయపడ్డారు. కామన్ సివిల్ కోడ పై అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం ఖమ్మం లో జరిగింది. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ..పైకి లింగసమానత్వం కోసమేనని చెపుతున్న బీజేపీ 21వ లా కమిషన్ సున్నితంగా హెచ్చరించిన కీలక అంశాలను మరుగున పడేస్తోందని విమర్శించారు. బీజేపీకి దేశంలోని పౌరుల మధ్య లింగసమానత్వం ఉండాలని కోరుకుంటే 2014నుండి పూర్తి మెజారిటీతో పార్లమెంటులో సభ్యులను కలిగిన బీజేపీ మహిళా రిజర్వేషన్ల బిల్లుకు ఎందుకు అమోదం తెలపలేదని ప్రశ్నించారు. 2014 ఎన్నికలకు ముందు నుండే మూడు ప్రధాన అంశాలను దేశంలో అమలుచేసేందుకు ఒక ఎజెండాగా ముందుకు తెచ్చిందన్నారు. వాటిలో ముఖ్యమైనవి కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, బాబ్రీ మసీదు స్థానంలో రామ మందిరం నిర్మాణం చెయ్యడం, మూడో అంశంగా కామల్ సివిల్ కోడ్ అంశమని అఫ్జల్ హసన్ తెలిపారు. బీజేపీకి నిజంగా లింగ సమానత్వంపై చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లును ఎందుకు చట్టం చేయలేదని అఫ్జల్‌హసన్ ప్రశ్నించారు. ఇప్పటికే కామన్ సివిల్ కోడ్ అంశంపై నాగాలాండ్‌లో పెద్ద ఎత్తున బీజేపీకి వ్యతిరేకత వ్యక్తమైందని గుర్తుచేశారు. అందుకే ప్రజల మధ్య విభజన రేఖలు గీసేలా, దేశ ప్రజల్లో అసమానతలు తీసుకొచ్చేలా వ్యవహరిస్తున్న బీజేపీ ఎత్తుగడలను తిప్పికొట్టాలని అఫ్జల్ హసన్ పిలుపునిచ్చారు. లౌకిక వాదులు, ప్రజాస్వామ్య వాదులు, అభ్యుదయ, ప్రజాతంత్ర వాదులు కామన్ సివిల్ కోడ్ బిల్లుపై ఉద్యమించాలని ఆయన కోరారు.

# ఈ నెల 12న విద్యాసంస్థల బంద్

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులును నియంత్రించాలని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో నెల కొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు స్థానిక ఖమ్మం నగరంలోని గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ సన్నాహక సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు తుడుం ప్రవీణ్ పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్ పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి మస్తాన్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 17,5 00 ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డొనేషన్ల పేరుతో పాటు ఫీజులు అధికంగా వసూలు చేయడంతో పాటు యూనిఫాంలో పుస్తకాలు తమ వద్ద కొనుగోలు చేయాలంటూ తల్లితండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. 12న జరిగే బందుకు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థి తల్లిదండ్రులు బంద్ కు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎఐఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, పీడీఎస్ యూ, జిల్లా నాయకులు సందీప్ ,చందులాల్ లక్ష్మణ్, వీరేందర్ కరుణ్ రవి సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.